# రోజుకో [illegible]దండి కావాలా?



"అక్కా! అక్కా! నువ్వే మనుకోక తే ఓ మాట చెపుతాను" అప్పుడే క జి మంచి వస్తూ, పక్క పోర్షనుల్లోని మ యింట్లోకి వెళ్ళిపోతున్న మంజుల.... మ గుమ్మం ముందు వరండాలో కూర్చుని బి య్య మేరుతున్న అరుణతో అంది.

"ఏమిటమ్మా మంజూ! అది?" వి ుయ మేమిటో తెలుసుకోవాలనే ఉత్సుకతతో ఁడి గింది అరుణ.

"తరువాత నా మీద కోపం తెచ కో కూడదు."

"నే చెప్పేది నీ మంచికే మరి."

"అట్నే అలాంటిదేం ఉండదులే! త్వ గా చెప్పు!" ఉత్కంఠ భరించలేక అడి ది అరుణ.

"కాలేజీ మంచి వస్తూ చూశాను. ావ గారి పై వీధిలో ఒక యింట్లో ఉనా ను. ఎవరో ఒకావిడతో....ఆవిడ అందం నే ఉంది—నవ్వుతూ కబుర్లు చెపుతున్నా ు. ఆమె గూడా బావగారి కబుర్లకు పదే దే నవ్వుతోంది. చెప్ప వద్దమనుకుని గూడా .నీ జాగ్రత్త కోసం చెప్పాను. ఇకపైన గ వలసిందేమిటో నువ్వు చూసుకోవాలి!" లోపికి వెళ్ళిపోయింది మంజుల.

బాధతో బరువెక్కిన హృదయంతో అక్కడనుంచి లేచిపోయింది అరుణ.

* * *

ఆ రాత్రి ఎనిమిదింటి కొచ్చిన విష్ణుమూర్తిని నిలవేసి అడుగుదామనుకొంది. పెళ్ళయి కాపరాని కొచ్చిన ఈ సంవత్సరంలో తమ మధ్య కలత లనేవి లేవు. నిజం చెప్పాలంటే విష్ణుమూర్తి తననో ఆరాధ్య దేవతలా పువ్వుల్లో పెట్టి చూసుకుంటున్నాడు. ఈ విషయంలో తొందరపడితే బావుంటుందో లేదో? పోనీ! కొన్ని రోజులు వేచి చూద్దాం! అనుకొంది అరుణ.

"అరూ! ఇవ్వాళేదో కొత్త రకం అందం మెరుస్తోంది. నీ కళ్ళల్లో!" అన్న అతని లాలనకు మురిసిపోయి అతని కౌగిలిలో పరవశించి పోయింది.

మరుసటిరోజు విష్ణుమూర్తి ఆఫీసుకు వెళ్ళిపోయిన తరువాత అతను విడిచిన బట్టలు ఉతికి ఆర వేస్తోంది అరుణ. ఎండిన తరువాత ఇస్త్రీ చేద్దామనే ఉద్దేశ్యంతో. బట్టల వాషింగ్ ఖర్చులు పొదుపు చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ మధ్యనే ఓ ఎలక్ట్రికల్ ఐరన్ బాక్సు కొనుక్కొచ్చాడు విష్ణుమూర్తి.

"అమ్మాయ్ మాట!" పిలిచిన తాలూకు శాల్తీ! పక్కంటి పార్వతమ్మగారు! సరిహద్దు గోడ మీద నుంచి ఆవిడ ముఖం మాత్రం కనిపిస్తోంది.

"ఏమిటండీ! పిలిచారా!"

గోడదగ్గరికి కెళ్ళింది అరుణ. మిగిలిన బట్టల్ని అక్కడున్న రాతి శప్టామీద పెట్టి.

"ఈ సంగతి తెలుసా నీకు!" దవడలు నొక్కుకుంది పార్వతమ్మ. "ఇంటి మగాణ్ని ఓ కంట కనిపెట్టాలమ్మా" హెచ్చరిస్తున్నట్లుగా అంది.

"ఏమిటో చెప్పండి త్వరగా!" అన్నట్టు చూపిందామె వైపు-అరుణ.

విష్ణుమూర్తి మీద ఇది రెండో కంప్లయింటు!

"మా రెండో కోడలు తన స్నేహితురాలు కమల యింటికి ఇందాక వెళ్ళేసరికి మీ ఆయన ఆమెతో కులాసా కబుర్లు ముగించి అప్పుడే బయటికి వస్తున్నాడట. మా కోడల్ని చూసి ఉలిక్కిపడి వెళ్ళిపోయాట్ట! అయినా, రంభలాంటి నిన్నింట్లో పెట్టుకుని! ఏం బుద్ధులమ్మా అవి! పిదప కాలం బుద్ధులు కాక పోతేను!"

ఇక భరించలేనట్టు ఇంట్లోకి పరుగెత్తుకు వెళ్ళి పక్కమీద వాలిపోయిందరుణ. తన భర్త పతనమయి. పరస్త్రీ వ్యామోహంలో పడి పోతున్నట్లు....తనకు కాకుండా పోతున్నట్లు....న్యాయంగా తనకు చెందవలసిన ఆయన సంపాదన పరస్త్రీల పాలయి పోతున్నట్లు........ ఊహించుకొని వెక్కివెక్కి ఏడ్చింది.

"మొహమలా ఉందేమిటి అరూ!"

రాత్రి విష్ణుమూర్తి ప్రేమగా అక్కున జేర్చుకున్నప్పుడు ఏం చెప్పాలో ఎలా మొదలు పెట్టాలో తెలియక ఏమీ అనలేక పోయింది అరుణ. ఎవరో తన గొంతును నొక్కినట్లు ఫీలయింది. 'పొగవల్ల' అని మాత్రం పొడిగా సమాధానం చెప్పి ఊరుకుంది.

ఆ తరువాత మూడు రోజులు నరక సదృ

వడ్లమన్నాటి లక్ష్మీప్రసన్న

శమే అయింది అరుణకు. ఎదురింటి ములాయన పనిగట్టు కొచ్చి మరీ చెప్పాద రోజు. ఇదిగో అమ్మాయీ! ఇలా కళ్ళు వదిలావంటే, మీ ఆయన నీకు దక్కడు ఇందాక అటుగా వస్తూ చూశాను ... పర ధామయ్యగారి కమలతో పకపకలు-ఇకఇకలు పై బజారులో పద్మజవాళ్ళ విధ వత్తగార ప్రత్యేకంగా నడవలేక నడచుకుంటూ వచ్చి చెవుల్లో గుయ్ గుయ్ లాడింది.

"మీ ఆయనేమిటి మా యింటి వాళ్ళమ్మాయితో ఆ కబుర్లు ఆ సరసాలూను!"

దూరంగా ఇంకో పేటలో ఉన్న తన స్నేహితురాలు విమల సిటీ బస్సెక్కి మరీ వచ్చి తనను సన్నసన్నగా ఆప్యాయంగా మందలించింది.

"ఏమిటి! అరూ! మీ ఆయన్ని ఊరి వాళ్ళ ఆడవాళ్ళ పాలుచేసి నీ కొంప కూల్చుకో దల్చుకున్నావా!" అని.

నోరు వెళ్ళబెట్టుకుని అలాగే చూస్తూ తనతో "ఏమిటి మీ ఆయన మా ఇంటి పక్క వాళ్ళ షోకిల్లా కాలేజీ పిల్లతో ఒకటే కబుర్లు-నవ్వులూను!" అంది ముఖం చిట్లించి.

"అయినా ఇదంతా నీ అలుసు చూసుకుని కాకపోతే! గట్టిగా నిలవేసి ఖచ్చితంగా తేల్చుకో లేవటే? కట్టుకున్న పెళ్ళాన్ని నేను కావాలా? నీకు రోజుకో ఆడది కావాలా?" అని. ముఖ కవళికల్ని భావాల కనుగుణంగా మారుస్తోంది విమల. "ఇదుకో ఇట్రా!" అంటూ దగ్గరగా పిలిచి గొంతు తగ్గించి మరీ ఉపదేశించింది.

"ఒకటి:- రాగానే రుసరుసలాడుతు.... చిరాకుతో ఈసడించు మీ ఆయన్ను!"

"రెండు:- సూటి పోటీ మాటల ఈటెలతో పొడువు!"

"మూడు:- తిండిపెట్టకుండా మాడ్చు!"

"నాలుగు:- పడకగదిలో.... ఏ మాత్రం బిగువు సడలించకు. దగ్గరకు రానీయకుండా శాత్సారం చెయ్!"

నానారకాల ఆయుధాలు ప్రయోగించి లొంగదీసుకోకపోతే ఈ మగవాళ్ళకు పట్టపగ్గా లుంటాయటే! పిచ్చి మొహమా! వస్తా! జాగ్రత్త! లక్!" తన అమూల్య సలహా సంపద కాస్తా కుమ్మరించి మళ్ళీ సిటీ బస్సెక్కి వెళ్ళిపోయింది విమల.

ఇంతమంది సీరియల్‌గా.... సీరియస్‌గా... చెప్పేసరికి అరుణలో ఇంతకుముందున్న ఓర్పు హారతి కర్పూరంలా హరించిపోయింది. కోపంతో ముఖమంతా అరుణిమ దాల్చింది. అసహనంతో పిచ్చెత్తిపోయినట్లయింది. ఎప్పుడో చూసిన ఓ సినిమా గుర్తుకొచ్చి సత్యభామావతారం ఎత్తింది. ఆ రాత్రి ఇంటికి చేరుకున్న విష్ణుమూర్తి పని.... పాపం! అగచాట్లపాలే అయింది. స్నేహితురాలు చెప్పిన చిట్కాలు.... తుచ తప్పకుండా ప్రయోగం జరిపింది.... అరుణ. ఆమె ప్రతి మాటకు ప్రతిచేష్టకు విస్మయం పాలయ్యాడు విష్ణుమూర్తి. చివరకు ఆఖరి సీనులో అదే! పడకగది సీనులో.... బలవంతంగా అరుణను దగ్గరకు తీసుకుని "అరూ! నా బంగారు! ఏమైంది నీ కివ్వాళ? ఏమిటి ఆగ్రహం? ఎందుకు తప్పింది దేవిగారి అనుగ్రహం?" అన్నాడు కళ్లు నుదురు చుంబిస్తూ.

"చాల్లెండి మీ కపటప్రేమలు?" రుసరుసలింకా తగ్గలేదు అరుణకు. అడుగడుక్కా ఆశ్చర్యపోవటం విష్ణుమూర్తి వంతయింది.

"అరుణ ఈరోజెందుకింత విపరీతంగా ప్రవర్తిస్తోంది?" ఈ ప్రశ్నకు సమాధానం లేదతనికి.

కొంచెంసేపు భరించలేని నిశ్శబ్దం రాజ్యం చేసిన తర్వాత అరుణే అందుకుంది రోషంగా.

"రోజుకోదాని దగ్గరకెళ్ళి కబుర్లు చెప్పకొస్తున్నారుగా! ఇక నేనెందుకు? వెళ్ళండి! వాళ్ళదగ్గరకే పోయి కులకండి!" కాని ఆ కోపం నిలబడ లేదరుణలో. కొన్ని క్షణాల్లో.... ఆగ్రహం కాస్తా విలాపంగా మారిపోయింది.

"ఏం! మీకు నేనేం తక్కువ చేశాను? నేను హేమమాలినికి డిటోలా ఉంటానని.... నన్ను కొరుక్కు తినాలనిపిస్తుందని మీరేగా అన్నారు? పెళ్ళయి ఏడాదేగా అయింది! పిల్లా పిచుగూడా ఇంకా లేరుగా! అప్పుడే మీకు నేనంత వెగటయిపోయానా? అడ్డమయిన ఆడవాళ్ళతో ఏమిటా కబుర్లు రోజూ! ఇవాళ కబుర్లు రేపు కౌగలింతలు....!" వెక్కిళ్ళను ఆపుకోటానికి విఫలప్రయత్నం చేస్తోందరుణ. ఆమె ముక్కుపుటా లదిరిపడుతున్నాయ్.

ఈ డైలాగులో పరిస్థితి అర్థమయింది విష్ణుమూర్తికి. "ఓహ్! ఇదాసంగతి!" చిన్నగా నవ్వుకున్నాడు విష్ణుమూర్తి.

"అప్పుడే అమ్మలక్కలు మూటలు మోసేరన్న మాట!" నవ్వాపుకోలేక పెద్దగా నేనవ్వేశాడు విష్ణుమూర్తి. ఈసారి ఆశ్చర్యం అరుణ పాలయింది.

"అరూ! నా పిచ్చి అరూ!" అరుణను దగ్గరకు లాక్కుని కన్నీళ్ళు తుడిచి లెక్కపెట్టి మరో మూడుసార్లు ముద్దుపెట్టుకున్నాడు. తరువాతామెను చటుక్కున వదిలేసి- "అరూ! ఒక్కసారిలా చూడు!" అంటూ జేబులోంచి ఓ కాగితం తీసి చూపించి "చదువుకో నీకే తెలుస్తుంది!" అన్నాడు చిరునవ్వుతో.

అది చదివిన అరుణా.... ది బెస్ట్ క్లాస్ పాస్డ్! గారి ముఖంలో ఈస్టుమన్ కలర్ చిత్రంలా రంగులు మారాయి. క్లైమాక్సు సీనులో హీరోయిన్‌లా...."నన్ను క్షమించరూ! మిమ్మల్నినవసరంగా అవమానించాను. వాళ్ళ.... వాళ్ళమాటలు విని...." అని పాత చింతకాయ డైలాగు వల్లించి.... కొత్తదనం కోపం. తాపత్రయ పడుతున్నట్లుగా...."అసలు మీ తల్లిదండ్రులు చాలా పొరపాటు చేశారు సుమండీ" అంది. ఆమె ముఖంలో కోటి ప్రభల కాంతులు వెల్లివిరుస్తున్నాయి.

"ఏమిటరూ! వాళ్ళు చేసిన ఆ ఘోరతప్పిదం?" నాటకఫక్కీలో అన్నాడు విష్ణుమూర్తి.

"మీ పేరు విష్ణుమూర్తి అనిగాక "శ్రీరామచంద్రమూర్తి" అని పెడితే నిజంగా మీరు సార్థక నామధేయులయి ఉండేవారు. ఇప్పటికీ ఎప్పటికీ మీరు నావారే!" అంటూ ముందు ముద్దులతో ముంచెత్తింది. తరువాత కౌగిలిలో గుచ్చెత్తిందని చెప్పటం ఈ కథ కనవసరం.

* * *

"చేస్తున్న ఉద్యోగంలో.... (అదీ ఓ ప్రైవేటు కంపెనీలో) సంపాదన చాలకపోవటంలో.... తీరిక సమయాల్లో ఒకటి రెండు లోకల్ పత్రికలలో.... పార్ట్‌టైమ్ జాబ్ చేస్తాడో విష్ణుమూర్తి. "అంతర్జాతీయ స్త్రీల సంవత్సరం గురించి అతివల అభిప్రాయాలు" అన్న శీర్షిక కింద ప్రచురించటానికిగాను.... కొంతమంది కోమలుల అభిప్రాయం సేకరించమని ఆదేశించిందో మాసపత్రిక. అదీ ఆ కాగితం! అదే.... విష్ణుమూర్తి సంసారంలో చిన్నసైజు తుపాను సృష్టించి.... మళ్ళీ ఆకాశాన్ని నిర్మలంగా చేసి... వారి దాంపత్య బంధాన్ని మరింత పటిష్టం చేసింది.

జ్యోతి